# ఈ లోకం యొక్క అంతాన్ని యోహాను చూశాడు

*తనయందు విశ్వాసముంచే ఏ చిన్న బిడ్డనైనా ఆహ్వానించడానికి యేసు సిద్ధంగా నిలబడ్డాడు*

**ప్రార్థన :** ప్రియ ప్రభువా పరలోకంలోకి చేరుస్తానన్న నీ వాగ్దానాన్ని మననం చేసుకొని ఆనందించడానికి పిల్లలకు సహాయం చేయి.

పిల్లల వయసు ఆత్మీయ స్థాయి మరియు గ్రహింపుశక్తికి అనుగుణంగా అభ్యాస క్రియలను ఎన్నుకోండి.

అంత్య దినాలలో భూలోకంలోను మరియు పరలోకంలోనూ ఏం జరుగుతుందో దర్శనం ద్వారా దేవుడు యోహానుకు తెలియజేసిన విషయాన్ని ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి కంఠతా చెప్పవచ్చు లేదా ప్రకటన 20:11 మరియు 21:4 మరియు 21:22, నుండి 22:5 వరకు చదివి వినిపించవచ్చు.



ఈ క్రింది ప్రశ్నలడగండి. *(ప్రశ్నల ప్రక్కనే జవాబులు సూచించబడ్డాయి)*

- మరణించిన వారందరికి ఏం జరిగింది. *(ప్రకటన 20:12 చూడండి)*
- జీవగ్రంథంలో పేర్లు వ్రాయబడని వారికేం జరిగింది? *(20:15 చూడండి)*
- మన నూతన గృహమైన నూతన యెరూషలేం ఏ విధంగా ఉంటుంది? *(21:2 చూడండి)*
- పరలోకంలో ఎన్నడూ జరుగని విషయాలేవి? *(21:4 చూడండి)*
- ఎందువల్ల అక్కడ దేవాలయంగానీ, సూర్యచంద్రులు గానీ లేవు? *(21:22–23 చూడండి)*
- ఆ నగరంలోని రాజవీధి మధ్యలో ఉన్న రెండు అంశాలేవి? *(22:1–2 చూడండి)*

**పున:ర్విమర్శనము**

- మనం పరలోకంలో ఏమేమి చూస్తాము? *(దేవుడు, ఒక ధవళ సింహాసనం, గ్రంథాలు, యేసు, వెలుగు, మరణించిన ప్రజలు ఒక అందమైన నగరం, ఒక నది, జీవ వృక్షం)*
- మనం పరలోకంలో వేటిని చూడము? *(మరణం, నరకం, ఏడ్పు, రాత్రి (చీకటి), సూర్యుడు, చంద్రుడు, పాపం మరియు అనారోగ్యం)*

**1. యోహాను చూసిన "పరలోక దర్శనం"లోని భాగాలను నాటికగా ప్రదర్శించండి**

- పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి సంఘ నాయకునితో కలిసి ఏర్పాట్లు చేయండి.
- మీ బోధనా సమయంలో పిల్లలు నాటిక ప్రదర్శనకు సిద్ధపడేలా చూడండి.
- కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

- పెద్ద పిల్లలు కానీ లేదా పెద్దవారు గానీ సువార్తికుని మరియు కథకుని పాత్రలు ధరించాలి.
- చిన్న పిల్లలు స్నేహితుల పాత్రలు పోషింపవచ్చును.

**కథకుడు:** ప్రకటన 20:11–15లోని దర్శనం యొక్క మొదటి భాగం చెప్పి "ఒక సువార్తికుడు తన స్నేహితునితో ఏం చెప్తున్నాడో వినండి.

**సువార్తికుడు:** నేను ప్రకటన గ్రంథం చదివాను. భవిష్యత్తులో మహాగొప్ప ధవళ సింహాసనం మీద ఆసీనుడై ఉండే దేవున్ని మనం చూస్తాం.

**మొదటి స్నేహితుడు :** దేవుడు అందరినీ ప్రేమిస్తాడు మరి ఆయన అందరినీ పరలోకంలోకి ప్రవేశింపజేస్తాడా?

**సువార్తికుడు :** జీవగ్రంథంలో ఎవరి పేర్లైతే ఉంటాయో ఆ విశ్వాసులు మాత్రమే పరలోకంలోకి ప్రవేశిస్తారు.

**రెండవ స్నేహితుడు :** నేను యేసును ప్రేమిస్తున్నాను. కాని కొన్నిసార్లు చెడు పనులు చేస్తాను. నేను పరలోకంలో కూడ పాపం చేస్తానా?

**సువార్తికుడు :** లేదు! దేవుడు నిన్ను మారుస్తాడు. మనం చేసినవన్నీ ఆయన గ్రంథంలో వ్రాసి ఉంచుతాడు. మన చెడుపనులకు తీర్పు తీర్చబడుతుంది. మన మంచి పనులకు దేవుడు తగిన ప్రతిఫలమిస్తాడు.

**మూడవ స్నేహితుడు :** "యేసును తిరస్కరించిన వారికి ఏమి జరుగును?"

**సువార్తికుడు :** "జీవి గ్రంథమందు ఎవరిపేర్లు కనబడలేదో వారు అగ్నిగుండములో ప్రవేశించుదురు".

**మూడవ స్నేహితుడు :** నా పేరును యేసు ప్రభువు జీవగ్రంథంలో వ్రాయాలని నేను కోరుకొంటున్నాను.

**కథకుడు :** ప్రకటన 21:1–4లోని దర్శనంలో రెండవ భాగం చెప్పి "సువార్తికుడు తన స్నేహితునితో ఏం చెప్తున్నాడో వినండి" అనాలి.

**సువార్తికుడు :** పరలోకం ఆనందంతో నిండిన అందమైన వధువువలె ఉంటుంది.

**నాల్గవ స్నేహితుడు :** బహుశా దేవుడు నన్ను పరలోకంలో ప్రవేశింపనియ్యడనుకుంటాను. నా జీవితంలో ఎన్నో బాధలు ఎన్నో సమస్యలున్నాయి.

**సువార్తికుడు :** దేవుడు నీ బాధలను నొప్పులను తీసివేస్తాడు. ఈ జీవితంలోని చెడు విషయాలన్నీ వదిలివేయబడతాయి.

**నాల్గవ స్నేహితుడు :** ఇంకే మాత్రం బాధ, నొప్పి, వేదనలేని చోటికి వెళ్ళాలని ఆశపడుతున్నాను.

**కథకుడు :** ప్రకటన 21:22 నుండి 22:6 వరకు గల కథలోని మూడవ భాగం చెప్పి "ఆ స్నేహితుడేమంటున్నాడో వినండి" అనాలి.

**ఐదవ స్నేహితుడు :** దేవున్ని ఆరాధించే దేవాలయం పరలోకంలో చాలా పెద్దదిగా ఉంటుందా?

**సువార్తికుడు :** లేదు, అక్కడ దేవాలయముండదు దేవుడే మనతో నివసిస్తాడు. ఆయనే మన ఆలయం. ఆయన వెలుగు ఎంతగా ప్రకాశిస్తుందంటే అక్కడ సూర్యచంద్రుల అవసరం ఉండదు.

**ఐదవ స్నేహితుడు :** అంటే, అక్కడ చెట్లు, నదులు కూడ ఉండవనుకుంటాను.

**సువార్తికుడు :** ఉంటాయి పరలోకం మధ్యలో ఒక అందమైన జీవజలనది మరియు ఒక జీవవృక్షం ఉంటాయి.


**స్నేహితులందరు :** మేమక్కడికి వెళ్ళి యేసుతో ఉండాలని  కోరుకొంటున్నాము. నిరంతరం యేసు నామాన్ని స్తుతిస్తాం.

**కథకుడు :** నాటిక ప్రదర్శించడంలో తోడ్పడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

**ప్రశ్నలు :** పిల్లలు, పెద్దల కొరకు నాటికను ప్రదర్శించినట్లయితే పైన వ్రాయబడిన ప్రశ్నలను పిల్లలు పెద్దలనడగాలి. అంతే కాకుండా పరలోకంలో ఇంకా ఏమేమి అంటాయని వారు ఊహిస్తున్నారో చెప్పమనండి.

**కవిత :** ప్రకటన 19:6, 7, 8 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున ముగ్గురు పిల్లలు అప్పజెప్పాలి.

పిల్లలు "జీవవృక్షం' పటం గీయాలి. తాము గీసిన పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, పరలోకంలో జీవవృక్షం ద్వారా దేవుని స్వస్థత లభిస్తుందని వివరించాలి.



దేవుని అంతిమ తీర్పును గూర్చి మరియు పరలోకం గూర్చి పెద్దపిల్లలు కవితలు లేదా పాటలు వ్రాయాలి.

పెద్దపిల్లలు **ప్రకటన 21:3–4** కంఠస్థం చేయాలి. చిన్నపిల్లలు 4వ వచనం నేర్చుకోవాలి.

**ప్రార్థన :** ప్రియమైన యేసయ్యా, అపొస్తలుడైన యోహానుకు పరలోక దర్శనాన్ని ఇచ్చినందుకు వందనాలు. భవిష్యత్తును గూర్చి మేము భయపడనవసరంలేదు, యేసు పాపము మరియు సాతాను మీద అంతిమ విజయం సాధిస్తాడు. పరలోకం ఎంతో అందంగా ఉంటుంది. మేము నీ ముఖం చూస్తాం. నీతో నిరంతరం జీవిస్తాం.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net